Regd. No. H/NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 14-7-1978

జెరాక్స్ (ఫోటోస్టాట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
Rtn. డి. సి. హరిబాబు
ఫోన్ : 649
రాధా థియేటర్ దగ్గర - నెల్లూరు.
దస్తావేజులు, మార్కుల జాబితాలు, ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములు కాపీలు ఇవ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరి శ్రీరామమూర్తి సంచిక 28

మీ ఆధునిక రైసుమిల్లుల
రబ్బరు షెల్లర్లకు
—అత్యధిక దిగుబడులకు—
RAWAL (BOMBAY)
"రావల్"
బాంబే కంపెనీవారి
రబ్బరు రోలర్లనే వాడండి.
డిస్ట్రిబ్యూటర్స్
సాధు నారాయణరావు & కో
సంతపేట (ఫోన్ 929) నెల్లూరు

## మంత్రివర్గంలో మార్పులు- శాఖల సర్దుబాటు?

( మా హైదరాబాదు విలేఖరి )

ప్రభుత్వకార్యాలయాల పనివేళలలో మార్పు తీసుకురావాలన్న ముఖ్యమంత్రి ప్రతిపాదన సర్వత్రా చర్చనీయాంశమైంది. ఈ విషయమై పునరాలోచించడం, కొందరవడకు ఇష్టం లేదని మంత్రివర్గ సహచరులు డాక్టర్ చెన్నారెడ్డికి సలహా ఇచ్చారు. కానీ చెన్నారెడ్డి ఆ ప్రతిపాదనను అమలు జరపాలని చాలా పట్టుదలగా ఉన్నట్టున్నారు.

ఈ కొత్త పనివేళల వల్ల కొన్ని అనుకూలాలు ఉన్నమాట నిజమే; కానీ అది ఎంతవరకు ఆచరణ సాధ్యమన్నది చూడాలి. చెన్నారెడ్డిగారన్నట్లు ప్రపంచంలోని చాలా దేశాల్లో ఫ్యాక్టరీలేకాక ప్రభుత్వకార్యాలయాలుకూడా ఉదయం 7-30 కే పని చెయ్యడం ప్రారంభిస్తాయి. ఐతే మన దేశం, మన ఆచారవ్యవహారాలు, మన అలవాట్లు - ఇవన్నీ దృష్టిలోవుంచుకొంటే అది సాధ్యమా అన్నసందేహం కలుగక మానదు. ఎన్నో సంవత్సరాలుగా మనం ఈ పద్ధతికి అలవాటుపడిపోయాం. మన పారిశ్రామికత ఆ పద్ధతిని అనుసరిస్తూనే సాగుతూంది. ఇప్పుడు ఉన్నట్లుండి పనివేళల్లో మార్పుతెస్తే, దాంతోపాటు మరెన్నోవిషయాల్లో మార్పు జరగాలి. ఉదయం 7-30 కు ఆఫీసుకు హాజరు కావడమంటే ఆలోగా ఇళ్ళలో జరగాల్సిన పనులమాటేమిటి? తెల్లవారకమునుపే పాలు దొరకాలి; కాయగూరలు దొరకాలి; నీళ్ళురావాలి; బస్సుదొరకాలి ఇటువంటి సౌకర్యాలెన్నో ఏర్పడాలి. ఇవి ఒక్క రాష్ట్రప్రభుత్వం మాత్రమే చేయదగిన నిర్ణయంకాదు దాంతోపాటు కేంద్రప్రభుత్వంకూడా ఈ మార్పుకు అనుకూలంకావాలి. కేంద్రప్రభుత్వ కార్యాలయాల పనివేళల్లోకూడా మార్పురానిదే సమన్వయం కుదరదు పైగా ఎంతో గందరగోళంఏర్పడే అవకాశంకూడావుంది.

ఈమార్పుఎప్పట్నుంచి జరుగుతుందో ఇంకా నిర్ణయంకాలేదుకానీ, ఈ విషయంలో ఎన్ని విమర్శలువచ్చినా చెన్నారెడ్డిగారు ఖాతరు చేసేట్టులేదు. కొందరు తనను తుగ్లక్ అంటున్నారని, ఐనా తన అభిప్రాయం మార్చుకొనేది లేదని

—కొరవ 7 వ పేజీలో



2 తేదీ మద్రాసులో సినీహెరాల్డ్ బహుమతి ప్రదానోత్సవసభ బ్రహ్మాండంగా జరిగింది. ఆ సందర్భంలో ఆంధ్ర తమిళనాడు ముఖ్యమంత్రులు డాక్టరు చెన్నారెడ్డి, ఎం. జి. రామచంద్రన్‌గార్లను ఒకే మాలతో బంధించి ఆనందిస్తున్న అవార్డుల కమిటీ అధ్యక్షుడు టి. సుబ్బరామరెడ్డి, ఎనమిదవసారి ఉత్తమ హీరోగా అవార్డు పొందిన అక్కినేని.



మా ఇంటి ఆశాజ్యోతి
మా ఆత్మబంధువు
పేదప్రజల జీవనజ్యోతి
ఈనాటి మా అభివృద్ధికి కారకులయిన

## కె. వి. ఆర్.

(కలవకూరు వెంకటరెడ్డిగారి)

## తృతీయ వర్ధంతి

తే 20-7-78 ది గురువారం కె. వి. ఆర్. గారి సమాధితోటలో జరుగుతుంది.

వారి పవిత్ర ఆత్మకు
మా
శ్రద్ధాంజలులు సమర్పిస్తున్నాము.

—కె. వి. ఆర్. బ్రదర్సు & సన్సు

# కోదండరాముడు కరుణించాడు- బుచ్చిలో డిగ్రీకాలేజికి నిధిసమకూరింది!

నేగ్గా నెంబరం ప్రాకామ్య బుచ్చిరెడ్డి పాలెంకు ఈ సంవత్సరమే కాలేజి వచ్చి తీరుతుందని, అంతేకాదు, జూనియర్ కాలేజి కాకుండా పెద్ద కాలేజే వస్తుందని వెలి బుచ్చాము. అది రెండూకూడా దాదాపు నెరవేరిన స్థితి కానవచ్చునేమోనని పిస్తుంది.

మేమంతగట్టిగా అనాడు ఎందుకు వచ్చారు. వాళ్ళ నంతృప్తిలో కాలేజి వాగ్దానం చేయగా, తక్కింది చిన్న విరాళాలకా సేకరించి, జూనియర్ కాలేజికి చెల్లి చవలసిన మొత్తాన్ని ప్రభుత్వానికి అను కదలామనుకున్నారు కమిటీవాళ్ళు.


గతవారంలో సుందరరామయ్య, సామంతు సుబ్బారెడ్డి వగైరా కాలేజి కమిటీవాళ్ళు సమావేశమై, దాతలను

## జిల్లావార్తలు

చెన్నగరిగామంలో స్థానికులలో వరవేత్త లొక్కటుండిన సుబ్బారావు. శాసన సభ్యుడు శ్రీ సుందరరామయ్య చిత్తశుద్ధి పట్టుదల చూచిన తర్వాత మాలో అటు వంటి దృఢాభిప్రాయం ఏర్పడింది.

హైస్కూలు దాత అయిన స్వర్గీయ దొడ్ల లక్ష్మీనరసారెడ్డి కుటుంబీకులు, అంటే ఆయన ధర్మపత్ని సువర్ణనమ్మ, కుమారుడు రమణారెడ్డిగారలు జూనియర్ కాలేజికి విరాళమివ్వడానికి ముందుకు కలుసుకుంటూ, శ్రీ కోదండ రామస్వామి ఆలయ పాలకుడు శ్రీ డి.ఎం.కె. రెడ్డి కలుసుకోగా, దేవాలయ నిధులనుండి రెండులక్షల రూపాయలు ఇవ్వగలనని ఆయన వాగ్దానంచేశారు. అనాయాసంగా, సునాయాసంగా జరిగిన వాగ్దానం ఇది. డి.ఎం.కె. రెడ్డిగారిలో ఇంతటి ఔదార్యం, తెంపు తెగువ కట్టలుతెంచుకొని పారడం కలయో వైష్ణవ మాయయో అన్నట్లు ఆయన కుటుంబీకులను సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తడమేకాదు, కోదండరామ స్వామినే మొక్క మీద ప్రేరేపుకునేట్లు చేస్తుంది. కోదండరామస్వామిమాత్రం

—తరువాయి 7 వ పేజీలో



చెన్నూరులో సదరన్ సిట్రస్ ప్రాజక్టు శంకుస్థాపన-చిత్రంలో ఎడమవైపు: నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఎస్. వి. కృష్ణారెడ్డి, లెక్చరరు టి. గోపాలరావు; ఇటువైపు మంత్రి జనార్దనరెడ్డి ఎస్. వి. మహీధరరెడ్డి, ఎ. వి. కృష్ణారెడ్డి, ఎ. శ్యామసుందరరెడ్డి

# అంబాపురంకాదు- అగచాట్ల పురం!

- ఎండకు కరుగుతున్న వానకు ఉరుస్తున్న ఇళ్లు!
- మూడులక్షలు చెల్లించినా మంచినీళ్ళది సమస్యే!
- రాకపోకలకు ఇబ్బంది

### సింహపురి సమస్యలు

ఎవరికి పుట్టిన బిడ్డవురా వెక్కివెక్కి ఏడేవు? అన్నసామెత గుర్తొస్తుంది- నెల్లూరు నగరానికి నలుదిశలా విస్తరించిన కాలనీలు, నగర్లు, పురాలు వగైరా స్థితి చూస్తుంటే! టౌన్లో అక్కడక్కడా ప్రభుత్వ స్థలాలను దురాక్రమించుకొని ఏళ్ళ పూళ్ళుగా స్థిరనివాసాలేర్పరచుకొన్న పేద సాదలను అదిరించి బెదిరించి, అనువయింది అశలచూపి- మొత్తానికి ఎట్లా అయితేనేం, ఆతిరష్టంమీద అక్కడ్నుంచి తరలించి ఈ పునరావాస నగర్లకు చేర్పించారు జిల్లాఅధికారులు. టౌన్లో ఎక్కడ బడితే అక్కడ, కాల్వగట్లమీద, రోడ్ల ప్రక్కల, ఖాళీస్థలాల్లో దిక్కిరిక్కిరిగా చిందరవందరగా గుడిసెలేసుకొని, ఆ అనారోగ్యకూపాలలో దుర్గంధభూయిష్ట ప్రాంతాలలో అధ్వాన్నపుబ్రతుకులు గడుపుతున్నవార్ని కొత్తకాలనీల్లోకి తరలిస్తున్నారంటే ఎంతో సంతోషించాం. దురాక్రమణలు తొలగిపోయి టౌను శుభ్ర పడినందుకూ సంతోషించాము; ఆ పేదలను మురికికూపాలనుండి మంచిప్రదేశాలకు తరలించినందుకూ హర్షించాము. పైగా ఆ దురాక్రమణప్రదేశాల్లో కొందరు 'నోరుగల్గినవారు' గుడిసెలువేసి పేదాళ్ళకి వద్ద బాడుగలువసూలుచేసి అక్రమార్జన చేస్తుండేవారు. అదికూడా పోయినందుకు సంతోషించాము.

ఈ తరలింపు 1976 తుఫానుతో ప్రారంభమైంది. తూకుమానుమిట్ట, కొండదిబ్బ, బక్కంగుంట, కొత్తరోడ్డు వగైరా అనేకానేక ప్రాంతాలనుండి కొన్ని వేల కుటుంబాలను అంచెలంచెలుగా తరలించారు. ఎండాకాలంలో జరిగిన అగ్ని ప్రమాదాలను కొన్ని వందల ఇళ్ళు అహుతైపోయి, కొన్నివేలమంది నిరాశ్రయులుగాగా, వారికికూడా ఈ కొత్తకాలనీలతో పునరావాసం కల్పించారు.

ఆ కష్టజీవులకు అన్నాళ్ళకైనా తమ దంటూ ఒక ఇల్లు ఏర్పడ్డానికి ప్రభుత్వం సహాయంచెయ్యడం గొప్పవిషయమే, అభి నందించదగిన విషయమే. అతే దాంతో పాటే వారి కష్టాలుకూడా ఆరంభమయ్యాయి. ఈ కాలనీలుఏర్పడి ఇప్పటికి హెచ్చుతక్కువ రెండేళ్ళయినా వారి సమ

-తరువాయి 12 వ పేజీలో


గ్రామపంచాయితి కార్యాలయము - ఊటుకూరు

తేది 7-7-78

## టెండరు ప్రకటన

కోవూరు తాలూకా, ఊటుకూరు గ్రామపంచాయితీయందు దిగువ కనబరచిన పనులు చేయుటకు కార్యనిర్వాహక అధికారిచే రిజిస్టరు కంట్రాక్టరు వద్ద నుండి తే 17—7—1978 ది మధ్యాహ్నం 3 గంటల లోపుగా సీల్డు టెండర్లు తీసుకొనబడును. ధరావత్తు రూ 100/- లకు ఎస్టిమేటు విలువపై 5% చొప్పున చెల్లించవలెను. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| వరుస నెం | పనిపేరు | ఎస్టిమేటు మొత్తం | ఉత్తరువుయిచ్చిన తేదినుండి పని పూర్తిచేయవల్సినకాలం |
|---|---|---|---|
| 1) | జండాచెట్టువద్ద బావిబొడ్డు ప్లాటుఫారము కట్టించుటకు | రు 1200 | 2 నెలలు |
| 2) | దవనంవారిపాలెం హరిజనవాడ వద్ద బావిబొడ్డు ప్లాటుఫారం కట్టించుటకు | రు 1200 | 2 నెలలు |
| 3) | వెంకటరెడ్డిపాలెం బావి బొడ్డు ప్లాటుఫారం కట్టించుటకు | రు 1200 | 2 నెలలు |
| 4) | పోతల పెద రెడ్డి యింటివద్ద బొడ్డు ప్లాటుఫారం కట్టించుటకు | రు 1500 | 2 నెలలు |

సయ్యద్ రహిమ్ మొహిద్దీన్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు



## నెల్లూరు మూలపేట శ్రీ వేణుగోపాలస్వామివారి భూముల కౌలుకు బహిరంగ ఏలం

పై దేవస్థానము హక్కు అనుభవంగల యీ క్రింది షెడ్యూలు దాఖలా మాగాణిభూములను 1388 వ ఫసలీ నుండి 1393 వ ఫసలీ వరకు 6 సంవత్సరములకు కౌలుకు యివ్వబడును. కనుక భూమిని కౌలుకు తీసుకొనదలచినవారు సంవత్సరము 1-కి యెంత మక్తాయిచ్చునది తే 25-7-78 ది పగలు 9 గంటల నుండి 10 గంటల వరకు దేవస్థానము ఆఫీసులో మేనేజింగు ట్రస్టీగారి ముందర పాటలు పాడవలెను. పాటపాడువారు వందేపాలెం మాగాణిభూమికి రూ 5795 లున్ను; ఏనుగులవారి మాగాణిభూమికి రూ 2185 లున్ను; ధాన్యాగారదిబ్బలు మాగాణిభూమికి రూ 3825 లున్ను; ధాన్యాగారదిబ్బలు మెట్టభూమికి రూ 300 లున్ను, డిపాజిట్టు కట్టి పాటపాడవలయును. హెచ్చు పాటదారు మాగాణిభూమికి పుట్టి 1-కి రూ 960 లు వంతున ఒక సంవత్సరము రొఖమున్ను, మరియు మెట్టభూమికి యకరము 1-కి రూ 100 లు రొఖమున్ను ట్రస్టీలకు తృప్తికరమైన అసామి జామీను 3 రోజులలోగా యివ్వవలయును. పై నమోదైన రెండు షరత్తులు తప్పిపోయినయెడల డిపాజిట్టు మొత్తం కోల్పోవుటయేగాక తిరిగ్గిపాటవల్ల యేదైన నష్టమువచ్చిన అట్టి నష్టమునకు జవాబుదారియై యున్నారు. పై స్వామివారికి బాకీఉన్న కౌలుదారులపాట అంగీకరించబడదు. తే 25-7-78 దిన ఉదయం 10 గంటలకు హెచ్చుపాట ఖాయము చేయబడును. వేలం షరత్తులు దేవస్థానం ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

—షెడ్యూలు—

| నెల్లూరు | పట్టా నెంబరు | సర్వే నెంబరు | విస్తీర్ణం య సెం. | మాగాణి భూమి |
|---|---|---|---|---|
| 1) బిట్టు II | | | | |
| ,, | 5 | 1238 | 4-21 | ,, |
| ,, | 5 | 1239 | 2-00 | ,, |
| ,, | 392 | 1185 | 8-95 | ,, |
| | | | కుల్లు 10-16 | |
| 2) బిట్టు I | 392 | 1576/377 | 1-92 | |
| | | 1576/380 | 0-38 | |
| | | | కుల్లు 2-30 | |
| 3) బిట్టు II | 5 | 639/ఎ | 0-82 | ,, |
| ,, | | 683 | 4-32 | ,, |
| ,, | | 639/బి | 0-90 | ,, |
| ,, | | 641 | 1-00 | ,, |
| | | | కుల్లు 7-04 | |
| 4) బిట్టు II | 5 | 644 | 4-24 | మెట్టభూమి |

— ఇట్లు —

శ్రీ వేణుగోపాలస్వామివారి ధర్మకర్తలు.

# సింహపురి సమస్యలు

(6 వ పేజీ తరువాత)

స్థల్లో చాలాభాగం ఇంకా అపరిష్కృతం గానే వున్నాయి.

నెల్లూరు-పొదలకూరు రోడ్డులో అనేక కాలనీలున్నాయి. 'హెచ్. కె. బాబునగర్' అని పిలవబడుతున్న కాలనీలో దాదాపు రెండువేల ఇళ్ళున్నాయి. అలగే వెంగళరావునగర్, మహాత్మాగాంధీ నగర్లలో వెయ్యేసి ఇళ్ళయినా ఉంటాయి. ఇక అంబేద్కర్ నగర్, వెంగళరావు కాలనీలని-ఇంకా ఏవేవో చిన్నచిన్న కాలనీలున్నాయి. అన్నీకలిపి ఎంత లేదన్నా 6వేల ఇళ్ళయినా ఉంటాయి; 25వేల జనాభాకు తక్కువ లేకుండా ఉంటారు.

వెంగళరావు నగర్‌ను అంబాపురం అనికూడా అంటారు. ఆ రోజుల్లో వెంగళరావు నగర్లు ఊరూరా వెలిశాయికదా! కాబట్టి గుర్తుకోసం కాబోలు వాటికి తుఫాను నగరని, బి. నగరని రకరకాల మారు పేర్లు ఏర్పరచుకొన్నారు. పొదలకూరు రోడ్డులోని వెంగళరావు నగర్‌కు ప్రత్యేకమైన బోర్డయితే ఉందికానీ, దాన్నెవరూ ఆ పేరుతో పిలవరు. అంబాపురమనే అంటారు. అంబాపురమనికూడా అనటంమానేసి 'అగదాట్లపురం' అంటున్నారు. ఆపేరు విన్నప్పుడంతా మనస్సు చివుక్కుమంటుంది. ఎంత [illegible] ఉందో చూడండి ఆ పేరులో!

అగదాట్లపురమనబడే అంబాపురంలో ఎక్కువగా హరిజనులు, గిరిజనులు, ముస్లిములు తదితరులున్నారు. అందరూ రోజంతా కాయకష్టం చేసుకొని, ఏ పూటకాపూట గడుపుకొనేవారే.

వారికి ఆ కాలనీలో చక్కని విశాలమైన రోడ్లు వేశారు, మంచిస్కూలు, పార్కు కట్టించారు; దేదీప్యమానంగా వీధి దీపాలు వెలిగించారు; కొళాయిలతో మంచి నీళ్ళు సరఫరా చేస్తున్నారు. అతే వాటితో పాటు సమస్యలవల్లకూడా వారినిబాధించింది. "అప్పుడు ఈ ఇళ్ళు ఉచితం అన్నారు; ఇప్పుడు డబ్బు చెల్లించమంటున్నారు"- అని ఒక అంబాపురవాసి లబోదిబో మన్నాడు. ఇళ్ళు కట్టడానికి తుఫాను బాధితుల సహాయనిధినుండి, బ్యాంకుల నుండి అప్పట్లో 7 లక్షల 50 వేల రూపాయలు సమకూర్చారట. దాంతో ఇంటికి రు 600 లు వెచ్చించారట. ఆ మొత్తంలో రు 150 లు మాత్రం ప్రభుత్వం యిచ్చింది; మిగతా రు 350 లు బ్యాంకుద్వారా తెచ్చిన అప్పు. ఆ అప్పు తీర్చమనేసరికి కాలనీ వాసులకు గొంతుపట్టుకొన్నట్లయింది. అతే అందులో వారికోర్కె న్యాయమైందని అనలేము, సమర్థించనూలేము. బ్యాంకునుంచి అప్పుగాతీసుకొన్న మొత్తం ఏనాటికైనా వారు చెల్లించకతప్పదు.

కానీ ఆఇళ్ళుచూస్తే కడుపు భగ్గున మండిపోతుంది. ఆకాలనీ ప్రారంభోత్సవం నాడే పత్రికలవాళ్ళం కలెక్టరుతోఅన్నాం- అయ్యా, అవి ఎక్కువకాలం నిల్చేవికావు. ఆ కాక తుపానుకు వస్తే తుఫాను నగర్ కట్టించకతప్పదు-అని. ఇళ్ళకుపైన రేకులువేశారు; కాకపూతాడు. ఎండకు ఆ తాపం కరగడంతో రేకులు ఏ మాత్రం గట్టివైనా రామార్చలేం అనేట్లున్నాయి. వానకురిస్తే చినుకు బయటపడదు. గుణసుందరి సినిమాలో శివరావుఇల్లు మాదిరి వున్నాయి ఈ ఇళ్ళన్నీ! సూర్యచంద్రులు ఆయింట్లోనే కాపురం. ఒక్కొక్క ఇంటికి రూ. 600 లు ఖర్చు చేసినా, అంత 'ద్రోణం చెక్కర్లోదెం'గా ఇళ్ళు తయారయ్యాయదే విచారించాలి?

మొదట ఆ ఇళ్లను ఏవైనా మరమ్మతు చెయ్యించడానికి వీలౌతుందేమో జిల్లా అధికారులు చూడడం ముఖ్యం. వానాకాలం వస్తూంది. అలోగా ఇళ్ళు బాగుకాకపోతే వాళ్ళ ఇబ్బందులు చూడలేము.

ఈ కాలనీకి కొళాయిలు వగైరా సౌకర్యాలు కల్పించడానికిగాను మునిసిపాలిటీలో చేర్పించారు. మునిసిపాలిటీవారు మంచినీటి సరఫరాకు మూడున్నరలక్షలు వెచ్చించారట. రెండు మెయిన్ పైపులు వేయించారు. కాని అవి సరిగాలేవు. అప్పుడే చిట్లిపడ్డాయట; అందువల్ల నీటి సరఫరా సక్రమంగా జరగడంలేదు. పైగా రోజుకు రెండుగంటలే నీరు ఇస్తున్నారు. అంతకన్నా ఎక్కువ ఇవ్వడానికి అవకాశం లేదంటున్నారు. రెండో మూడో బావులు త్రవ్వించారు. ఉప్పునీళ్ళు పడ్డాయి. వాటివల్ల ఏమీ ఉపయోగం లేకుండాపోయింది.

పోతే, వెంగళరావు నగర్ వాసుల మరొక ముఖ్యసమస్య రాకపోకలు. పొద్దునలేస్తే పొట్టచేతపట్టుకొని టౌన్లోకి రావాలి; సాయంత్రందాకా రిక్షాలాగో, కూలీనాలీచేసో, లేదా ఇంకేదైనా చాకిరీ చేసో ఇంటికి వెళ్ళాలి. రిక్షావాళ్ళసంగతి సరే, మిగతావారికి టౌన్‌బస్సులే శరణ్యం. అవి చాలినన్ని లేవు. మగవాళ్ళే కాదు, ఆడవాళ్ళుకూడా ఏదో చాకిరీచేసి సంపాదించనిదే ఇల్లు గడవడం కష్టం. వాళ్ళు టౌన్లోకి రావాలి. రోజంతా ఇల్లావాకిలీ దొంగలకొదిలి రావాలి.

ఆ ప్రాంతాల్లో చెప్పుకోదగిన ఫ్యాక్టరీలు లేవు. ఒక గాజు ఫ్యాక్టరీ ఉంది. అందులో కొందరు స్త్రీలకు ఉద్యోగావకాశాలు లభించాయి. అంతకన్నా, ఏవైనా

—తరువాత 7 వ పేజీలో




Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore- (A. P.)